నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
5 అక్టోబరు 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



## లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావుకి ఎమ్మెల్యే ముత్తుముల శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యాల రావుకి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. శుక్రవారం ఉదయం తాడేపల్లెలోని లీడ్ క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన మాణిక్యాల రావుకి పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు శుభాకాంక్షలు తెలిపారు.

### లిడ్ క్యాప్ చైర్మన్‌ను సత్కరించిన షాలేం రాజు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు లిడ్ క్యాప్ చైర్మన్ గా శుక్రవారం బాధ్యత లుచేపట్టారు.ఈ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత,తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఖైతేపల్లి షాలెంరాజు చైర్మన్ గ బాధ్యతలు చేపట్టిన మాణిక్యరావును, శాలువాలతో,పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలు మాణిక్యరావు రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని గొప్ప పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని షాలేంరాజు తెలిపారు.

### లిడ్ క్యాప్ చైర్మన్‌ను ప్రతాప్ కుమార్ శుభాకాంక్షలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యా ప్ చైర్మన్‌గా పిల్లి మాణిక్య రావు తాడేపల్లిలోని లిడ్ క్యాప్ ఆఫీసు నందు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియ జేసినట్లు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు చీరాలలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న చక్రవర్తి బదిలీపై వెళ్లారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చక్రవర్తికికి వీడ్కోలు చెబుతూ నూతనంగా వచ్చిన అబ్దుల్ రషీద్‌ను మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం గ్రామ సమీపంలో సోమేశ్వర స్వామి, పార్వతి దేవాల యాలలో ఇత్తడి గుడిగంటలు చోరీకి గురయ్యాయి. బుధవారం అర్ధరాత్రి సమయంలో ఆలయంలోని గుడి గంటలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఉద యాన్నే ఆలయాలలో పూజలు నిర్వహించేందుకు వచ్చిన అర్చకులు గుడి గంటలు చోరీకి గురైనట్లుగా గుర్తిం చారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించడ ంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆల యంలోని సి.సి కెమెరాలలో రికార్డయిన సిసి పుటేజ్‌లను పరిశీలించారు. చోరీకి గురైన గుడి గంటల విలువ 18 వేలు ఉంటుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రెండు నూతన ఇంద్ర బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల




మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం ఆర్టీసీ డిపోకు చెందిన రెండు ఇంద్ర నూతన బస్సులను మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు ఇంద్ర బస్‌లు మార్కాపురం నుండి హైదరాబాదుకు నూతన బస్సులు నడపడంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు అత్యంత సౌలభ్యంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యుల వారు స్వయంగా బస్సులను కొంతసేపు నడిపి ప్రజలను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్టీసీ డిఎం, మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## చెత్త పన్ను ఎత్తివేయటం హర్షణీయం: గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: పేదల పక్షపాతి చంద్రబాబునాయుడు అని మరోసారి నిరూపితం అయ్యిందని, చెత్త పన్ను వసూళ్లను కూటమి ప్రభుత్వం వచ్చాక రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పారని, ఆ మాట ప్రకారం చెత్త పన్నును ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించటం హర్షనీయమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. చెత్తపన్ను తొలగింపు పై ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. చెత్త పన్ను వసూళ్లను మొదటి నుంచి టీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. కరోనా వేళ వినియోగ రుసుముల వసూళ్ల ప్రతిపాదనలను టీడీపీ, జనసేనలు వ్యతిరేకించారు. అయినప్పటికీ వ్యతిరేకతను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం తన పని తాను చేసుకుపోయిందని, ఇది పేద ప్రజలకు తీవ్ర భారంగా మారిందన్నారు. చెత్త సేకరణ పేరుతో గత ప్రభుత్వం ఇళ్ల నుంచి నెలకు రూ.30 నుంచి రూ.150 చొప్పున వసూలు చేసేదని, ఇలా ఏటా రూ.200 కోట్లు వసూలు చేసేదన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తమ ప్రభుత్వం రాగానే చెత్త పన్ను వసూలు చేయమని హామీ ఇచ్చారని, ఈ హామీని నిలుపుకున్నదని, ఇది మంచి ప్రభుత్వం అనటానికి ఇదే ఉదాహరణ అని డా.గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## ప్రకాశంలో వైసీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం: బూచేపల్లి



మార్కాపురం, మేజర్‌న్యూస్: అధికారం లేని సమయంలో, కష్టకాలంలో జగనన్న మాటను శిరోధార్యంగా భావించి, పిన్న వయసులో ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద రెడ్డికి సంపూర్ణ మద్దతు, తోడ్పాటును ఇస్తామని మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమ న్వయ కర్త అన్నా రాంబాబు అన్నారు. ఒంగోలు నూతన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జిల్లా అధ్యక్ష పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో పాల్గొని రాంబాబు మాట్లాడారు. క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన దర్శి ఎమ్యెల్యే డాక్టర్ బూచేపల్లి సమర్ధవంతంగా పార్టీని జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో నడప గలరనే విశ్వాసం ఉందన్నారు. ఇకపై జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు ఉత్తేజంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసేందుకు పార్టీ అధిష్టానం,జిల్లా నాయకత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం కొణిజేటి నగర్ కాలనీలో అక్రమంగా మద్యం నిలువ అమ్మకాలు నిర్వహి స్తున్నారని సమాచారం అందిన వెంటనే వేటపాలెం ఎస్సై సిబ్బందితో దాడి నిర్వహించి 100 క్వార్టర్ బాటిళ్లను స్వాధీ నం చేసుకొని, మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న ముద్దాయి బొడ్డు వెంకటేశ్వర్లు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. ఈ బాటిలలో ఓల్డ్ అడ్మిరల్ 180ఎంఎల్ 50 బాటి ల్స్, ఆఫీసర్స్ ఛాయిస్ 180ఎంఎల్ 50 బాటిల్స్ ఉన్నా య న్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమ మద్యం నిల్వలు చేసి విక్రయాలు జరుగునట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని మద్యం అమ్మకం దారులను హెచ్చరించారు. తదుపరి నిందితుని పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## బీబీసీలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం లో శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మధ్య సమన్వయం మెరుగుపరచడం కోసం సమావేశం ఏర్పాటు. విభాగాధిపతి ప్రొ.వి.చక్రధర్, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతిని, వారి క్రమశిక్షణను, వ్యక్తిత్వ వికాసాన్ని పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పరస్పర చర్చలు జరిపారు. ముఖ్యంగా, ప్రతి విద్యార్థి యొక్క బలాలు బలహీనతలను గుర్తించి, వాటిని మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వారి అగ్రగామి భవిష్యత్తుకు సరైన మార్గద ర్శకత్వం ఇవ్వడం ప్రధాన లక్ష్యంగా ఉంచారు.తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతోనే విద్యార్థుల పూర్తి స్థాయి వికాసం సాధ్యమవుతుందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుటకు వచ్చిన తల్లి తండ్రులకు విభాగాధిపతి ప్రొ.వి.చక్రధర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన డీపీఓగా కే ఎల్ ప్రభాకరరావు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఓ) గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కె.ఎల్.ప్రభాకరరావు. అనంతపురం జిల్లా నుంచి బదిలీ పై వచ్చిన ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన,ఆరోగ్య వంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని చెప్పారు. నూతన డిపిఓ కి బాపట్ల ఇన్చార్జి డిఎల్పిఓ, ఇఓపిఆర్, ఆర్డీ పులి శరత్ బాబు, ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## గాయత్రి అలంకారంలో వాసవి మాత



తాళ్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని తూర్పు గంగవరంలోని వాసవి అమ్మవారి దేవస్థానంలో శరన్న వరాత్రులు జరుగుతున్నాయి. రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు ఆలయ పూజారి బెల్లం కొండ శ్రీనివాస్ అమ్మవారికి కుంకుమ అర్చన లు అభిషేకాలు నిర్వహించారు. అమ్మ వారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసా దాలు స్వీకరించారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బంది. తలెత్తకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్ల చేశారు. మహిళ భక్తులు అధిక సంఖ్యల పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు ప్రత్యేకంగా చేశారు.

## బూచేపల్లి సభకి తరలిన వైసీపీ నేతలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: శుక్రవారం ఒంగోలులో జిల్లా వైసీపీ అధ్యక్షులుగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో మండలము నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ బూచేపల్లి శివప్ర సాద్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో వైసీపీ బలపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయ కులు తాతపూడి నాని జేమ్స్, వెంక టరెడ్డి, మోటుపల్లి తిరుపతిరెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, దాదా సోమయ్య, వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.

## వరిగడ్డి ట్రాక్టర్‌కు అగ్నిప్రమాదం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ట్రాక్టర్ పై తరలిస్తున్న వరిగడ్డి దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది.భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం ఇతర గ్రామాల నుండి అద్దేపల్లి గ్రామానికి చెందిన రైతులు ఏపీ 39యు డబ్ల్యూ5687 నెంబర్ గల ట్రాక్టర్ పై వరి గడ్డితోలుకు వస్తున్న నేపథ్యంలో చావలి బస్టాండ్ సెంటర్లో ట్రాక్టర్ పై నున్న వరిగడ్డికి విద్యుత్ వైర్లు తగలడంతో నిప్పు అంటుకుంది. చుట్టుపక్కల ప్రజలు కేకలు వేయడంతో ట్రాక్టర్ ను నిలిపి వేసి వరిగడ్డిని ట్రక్కులో నుంచి తొలగించేశారు.ట్రాక్టర్ కు, ట్రక్కు కు ఎటువంటి ప్రమాదం జరగలేదని ఆయన పేర్కొన్నారు. సకాలంలో భట్టిప్రోలు ప్రజలు స్పందించి వరిగడ్డిని తొలగించడంతో సంఘటన సుఖాంతమైందని ఆయన పేర్కొన్నారు.






# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పాలన

### కారంచేడులో ఓఎన్‌జిసి, రామ్‌కి గ్రూపు సంస్థల సహకారంతో మైక్రో ప్లాంట్ ప్రారంభం

### అతిథులుగా ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి, ఎంపి పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి, కలెక్టర్ మురళి

### పురంధేశ్వరి తనయుడు హితేష్ చెంచురాం రూ.కోటి విరాళం చెక్కు అందజేత

కారంచేడు, మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఓఎన్‌జీసీ, రామ్‌కి గ్రూప్ సంస్థల సహకారంతో కారంచేడులో నిర్మించిన జేపీచెరువు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ 1 ఎంఎల్‌డి మైక్రో ప్లాంట్ ను మంత్రి రవికుమార్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి శుక్రవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అదే గ్రామంలో నిర్మించనున్న మరొక ప్లాంటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర్లు, ఎంపీ పురందేశ్వరిల తనయుడు హితేష్ చెంచురాం ఒక కోటి రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. సూక్ష్మ శుద్ధ జల కేంద్రంలో యంత్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అతిథులు మాట్లాడారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి రవికుమార్ అన్నారు. కారంచేడు మండలం, నియోజకవర్గం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ ఫండ్ నుంచి నిధులను కేటాయించి గ్రామ ప్రజల దాహార్తి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని తెలిపారు. సామాజిక బాధ్యతతో దగ్గుబాటి హితేష్ చెంచురాం రూ.ఒక కోటి విరాళం అందించడం అభినందనీయం అన్నారు. మాతృభూమికి సేవ చేసే అవకాశం దక్కిందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించడం సంతోషదాయకమన్నారు. గ్రామంలో రహదారులు, కాల్వలు నిర్మించడం శుభపరిణామన్నారు. కాలుష్యమైన నీటిని ప్రజలు తాగుతున్నట్లు గుర్తించి శుద్ధ జల కేంద్రం







ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అధిక నిధులు వెచ్చించి నిర్మించిన కేంద్రాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూనిట్ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. శుద్ధ జల కేంద్రం భవిష్యత్తులో మరమ్మతులకు గురైతే దాతలను ఆశ్రయించకుండా గ్రామస్తులే వినియోగంలోకి తెచ్చుకోవాలన్నారు. జల వనరులను సంరక్షించుకోవాలని సూచించారు. జన్మస్థలం, కన్నతల్లిని మరువకుండా మన వంతు సహాయం అందించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఊరి ప్రజల సంక్షేమాన్ని కోరుతూ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం అభినందినీయమన్నారు. ఉన్నత స్థాయిలోకి ఎదిగినప్పటికీ బాధ్యతగా సేవలందించడం గొప్ప విషయం అన్నారు. జల వనరులు పరిశుభ్రతను కోల్పోతున్నాయన్నారు. వాటిని సంరక్షించుకుంటేనే భావితరాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర నిధులతో గ్రామంలో పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. 12 వేల జనాభా ఉన్న గ్రామంలో ప్రతిరోజు 10 లక్షల లీటర్ల శుద్ధ జలం పంపిణీ చేయడానికి ప్లాంట్ సమర్థంగా పనిచేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. సిసి రోడ్లు, సైడ్ కాల్వలు నిర్మిస్తామని, ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా సురక్షిత నీటిని సరఫరా చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కారంచేడు గ్రామానికి మరొక చెరువు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కొమ్మమూరు కాల్వపై లస్కర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామంలో విద్యుత్ లైన్లు, స్తంభాలు కొత్తవి ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కారంచేడు గ్రామానికి అవసరమైన శుద్ధజల కేంద్ర ప్రారంభించుకోవడం సంతోషదాయకమని మాజీమంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు అన్నారు. జన్మభూమి రుణం తీర్చుకునే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు శుద్ధ జలం అందించడం కొరకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# గాయత్రిదేవి అలంకారంలో పార్వతీ అమ్మ అమ్మవారు

### శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా రెండో రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ గాయత్రిదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి, శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయ దాతల కుంకుమ అర్చన, అర్య వైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోస్త్రం, పారాయణం, శ్రీ చక్రార్చన, నవావరణ పూజ, శ్రీ పార్వతీ సమేత నగేశ్వరస్వామి వారికి పంచామృత అభిషేకాలు, నైవేద్యం, మహాహారతి, తీర్థప్రసాదాల భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి చేసిన షోడశోపచార అలంకరణతో భక్తులను కనువిందు చేసింది. శనివారం అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని అర్చకులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, కొణిజేటీ సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ.అరుణ, శిద్దా లక్ష్మిపద్మజ, మహిళా భక్తులు పాల్గొన్నారు

# కుంటలో పడి అన్నదమ్ములు మృత్యువాత

### బోరున విలపిస్తున్న నాయనమ్మ, తాతయ్యలు

### రెండేళ్ల క్రితమే కొడుకు మృతి



పంగులూరు, మేజర్ న్యూస్: ఆడు కుంటూ ఆడుకుంటూ నీటి కుంటలో పడి అన్నదమ్ములు మృతి చెందిన ఘటన మండలంలోని బోద వాడలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... మృతులు కందుల మణిశ్రీ బ్రహ్మారెడ్డి (8), కందుల సిద్దు రెడ్డి (6) దసరా సెలవు నిమిత్తం బోదవాడ గ్రామంలోని నాయనమ్మ విజయలక్ష్మి తాతయ్య అంజిరెడ్డి వద్దకు వచ్చారు. రెండేళ్ల క్రితం కొడుకు కందుల భాస్కర్ రెడ్డి మరణించడంతో అప్పటినుంచి మనవళ్లు ఇద్దరూ తల్లి పుట్టినిల్లు అయిన కర్లపాలెం మండలం బేతంపూడిలో చదువుకుంటున్నారు. సెలవుల్లో బోదవాడలోని తాతయ్య నాయనమ్మ వద్దకు వచ్చి వెళుతూ ఉంటారు. తండ్రి చనిపోవడంతో మనవళ్ళలో కొడుకుని చూసుకుంటూ ముసలి ప్రాణాలు మురిసిపోయేవి. విధి వైపరీత్యం వాళ్ళ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. ఆరుబయట ఆడుకుంటున్న అన్నదమ్ములు ఇద్దరు ఇంటికి సమీపంలోని నేల బావిలో పొరపాటున పడి అక్కడికక్కడే మృతి చెందారు. అప్పటివరకు నాయనమ్మ, తాతయ్య అంటూ తన చుట్టూ తిరిగిన పిల్లలు విగతజీవులుగా మారడం ఆ ముసలి జీవితాల్లో విషాదాన్ని నింపింది. సమీపంలో వారు అన్నదమ్ములను బయటికి తీసేలోపు విగత జీవులుగా మారారు. మృతదేహాలను ఎస్సై వినోద్‌బాబు పరిశీలించారు.

# అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజల అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, రెవున్యూ, శాఖల అధికారులతో మాట్లాడారు. అనేక సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్నాయని గత ఐదేళ్లు వాటి ఊసే లేదని ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించేందుకు అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రజలందరూ మెచ్చేలా పాలన సాగించాలని ఆయన సూచించారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి సమస్యలు లేని రాష్ట్రంగా పాలన సాగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. గ్రామాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రహదారి సౌకర్యం ప్రధానమని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో గ్లోరియా పలువురు రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే పలువురు ఆర్డబ్ల్యూఎస్ ట్రాన్స్ కో అధికారులు ఎమ్మెల్యేని కలిశారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులకు సూచించారు.




ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా
నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న మా యువ నాయకుడు,
జనహృదయనేత, మా డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
ఏలూరి రాంబాబు
మాజీ సర్పంచ్, కామేపల్లి, జరుగుమల్లి (మం)


ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా
నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న మా యువ నాయకుడు,
జనహృదయనేత, మా డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
కె. శివయ్య
N.R.K
కొండపి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్


ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా
నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న మా యువ నాయకుడు,
సౌమ్యుడు, మృధుస్వభావి, జనహృదయనేత, మా డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శింగరాయకొండ మండల ఆర్యవైశ్య సంఘం




| | | | | |
|---|---|---|---|---|
| పోకూరి రవీంద్రబాబు<br>చతుకుపాడు | పోటు శ్రీనివాస మురళిబాబు<br>(పెద్దబాబు), కామేపల్లి | గాలి సందీప్<br>వర్ధినేనివారిపాలెం | నల్లమోతు వెంకటేశ్వర్లు<br>చింతలపాలెం | పేముల విజయ నిర్మల<br>పైడిపాడు |
| కొమ్మాలపాటి ప్రవీణ్<br>నందనవనం | ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి<br>రెడ్డిపాలెం | ఎనిమిరెడ్డి వెంకటేశ్వర్లు<br>(నల్లయ్య) రెడ్డిపాలెం | కొమ్మాలపాటి కృష్ణ<br>అక్కచెరువుపాలెం | రావిపాటి శేషయ్య<br>అక్కచెరువుపాలెం |
| వర్ధినేని కామాక్షయ్య<br>వర్ధినేనివారిపాలెం | నరాల సోమయ్య<br>వావిలేటిపాడు | తాటికొండ భీమయ్య<br>పచ్చవ | చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు<br>పచ్చవ | చదలవాడ బ్రహ్మేంద్రం<br>దావగూడూరు |
| బత్తిన బ్రహ్మయ్య<br>దావగూడూరు | బండ్లమూడి నరసింహారావు<br>దావగూడూరు | దామచర్ల శ్రీనివాసరావు<br>దావగూడూరు | కొరిమెళ్ళ శ్రీనివాసరావు<br>దావగూడూరు | కొరిమెళ్ళ వెంకటస్వామి<br>దావగూడూరు |
| కొటికలపూడి సుధాకర్<br>దావగూడూరు | పోతినేని అనిల్<br>దావగూడూరు | తోకల వెంకటేశ్వర్లు<br>తూమాడు | కోనూరి సుబ్బారావు<br>నందనవనం | పొన్నగంటి వెంకట నరసయ్య<br>ఎడ్లూరిపాడు |
| గుండపనేని వెంకటేశ్వర్లు<br>(జి.వి.), చిర్రకూరపాడు | నలదల రామారావు<br>చిర్రకూరపాడు | పాతూరి శ్రీహరిబాబు<br>నర్సింగోలు | కొమ్మాలపాటి<br>సుధాకర్ చౌదరి (సి.సి)<br>నందనవనం | స్వర్ణ సురేష్<br>నందనవనం |
| ఇట్టి సుబ్బారావు<br>రెడ్డిపాలెం | | | | |

**జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు**

## బీజేపీలో చేరిన పలు పార్టీల నేతలు



మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుపతిరావు నేతృత్వంలో ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు, నాయకులు మాజీ కేంద్ర మంత్రి ,ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి కారంచేడు వారి నివాసంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి కండువా కప్పి పార్టలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పార్టీని బలోపేతం చేయాలని నేతలకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం తిరుపతిరావుని పురందరేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు శంకర్రావు, దారా సురేష్, మొలతోటి శేఖర్ యడ్ల మోహన్, ఉప్పలపాటి అచ్యుతరామరాజు చెరుకూరి సుబ్బారావు, మట్టి పుల్లారావు, నల్లపునేనీ సాంబశివరావు, పోపురి రాధాకృష్ణ, నందిపాడు రాణి చౌడేశ్వరావు, సాతులూరు సునీత తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు నిర్మాణంపై అవగాహన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: గోకులం షెడ్డు నిర్మాణం గురించి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహి ంచారు. ఏపీఓ మురళి మాట్లాడుతూ రైతులు 6 గేదెలు కోసం షెడ్డు ఏర్పాటు చేయాలి, షెడ్డు నిర్మాణం ప్రతి స్టేజ్ జియో ట్యాగ్ చేయబడుతుందని అన్నారు. షెడ్డు నిర్మా ణం అంచనా విలువ రూ.2,30,000లు ఉందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మురళి ఎ.పి.ఓ, ప్రసాద్ జెఈ, టెక్నీకల్ అసిస్టెంట్‌లు, పీల్డ్ అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

## మృత దేహంతో బంధువులు ధర్నా



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీలోని వినాయకపురం పరిధిలో అక్రమ సంబంధం వ్యవహారంలో గంట శేఖర్(30) మృతి చెందాడు. దహన సంస్కారాలు నిర్వహించే తరుణంలో మృతుని భార్య సంబంధీకులు శవాన్ని తరలించకుండా అడ్డుకుంటూ కొత్త కాలువ సమీపంలోని వినాయక దేవస్థానం వద్ద గల ఆర్ అండ్ బి రోడ్డుపై శవాన్ని ఉంచి ధర్నాకు దిగారు. ధర్నా జరుగుతున్న సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి వారితో తగు విధంగా నచ్చజెప్పి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేశారు. ఈ ధర్నాలో బహుజన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు మాట్లాడుతూ మృతునికి కుమారుడు ఉన్నాడని భార్యకు కుమారునికి తగు న్యాయం చేయాలంటూ కోరారు. ఈ ధర్నాలో దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కట్ట నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐగా మూర్తి బాధ్యతలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కార్యాలయంలో ఆర్ఐగా మూర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అలాగే సర్వేయర్‌గా కాటమరాజు బాధ్యతలు చేపట్టారు. ఆర్ఐ మూర్తి తాళ్లూరు మండలం నుండి బదిలీపై ముండ్లమూరు వచ్చారు. సర్వేయర్ కాటమరాజు దర్శి మండలం నుండి బదిలీపై ముండ్లమూరు వచ్చారు. ఇద్దరు తాసిల్దార్ ఎల్.లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.

# రాజుపాలెం రోడ్డు వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారిపై రాజుపాలెం రోడ్డు వద్ద అండర్ పాస్ లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అండర్ పాస్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాజుపాలెం కే రాజుపాలెం జంట గ్రామాల ప్రజలు మాజీ కేంద్రమంత్రి, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరికి వినతి పత్రం అందజేశారు. మార్టూరు మండలం రాజుపాలెం బల్లికురవ మండలం కే రాజుపాలెం జంట గ్రామాల నాయకులు శుక్రవారం కారంచేడులో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధరేశ్వరిని కలిసి వినతిపత్రం అంద జేశారు. జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా రాజుపాలెం రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ నిర్మించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి పదులు సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని చాలామంది వికలాంగులయ్యారని అండర్ పాస్ లేక రాంగ్ రూట్లో ప్రయాణం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. చీరాల నుండి వినుకొండ వరకు ప్రయాణానికి ఈ అండర్ పాస్ చాలా కీలకమని ఆమె దృష్టికి తీసుకువచ్చారు .ముఖ్యంగా రాజుపాలెం, కే రాజుపాలెం, డేగర మూడీ గ్రామ ప్రజల వ్యవసాయ భూములు జాతీయ రహదారికి రెండు వైపులా ఉన్నాయని అండర్ పాస్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురంధరేశ్వరికి ఏ ఎం సి మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లపనేని రామారావు, కే.రాజుపాలెం టిడిపి నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, జాష్టి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే జీఎం సమావేశంలో ఎంపీ తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై విజయవాడ రైల్వే ఈటిటిసి కేంద్రంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తో నిర్వహించిన సమావేశంలో బాపట్ల రేపల్లె మధ్య కొత్త లైన్ కావాలని దాని ప్రాముఖ్యతను అవసరాన్ని వివరించారు బాపట్ల ఎంపీ లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్. ఈ సమావేశంలో బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ జిఎంను కోరిన వినతులు ఇలా ఉన్నాయి.ఆక్వా రంగంలో 40% వాటతో ఆంధ్రప్రదేశ్, దేశంలో ముందంజ లో ఉంది. ముఖ్యంగా ఆక్వాకల్చర్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు, రవాణా సదుపాయాల కొరకు రైల్ కనెక్టివిటీని పెంచవలసిన అవసరాన్ని తెలి పారు. బాపట్ల రైల్వే స్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు షెడ్యూల్డ్ స్టాపేజ్ కల్పించే విషయాన్ని లేవనెత్తారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఆగిపోయి పునరుద్ధరించబడని కొన్ని రైళ్ల సమస్యను లేవనెత్తారు.విజయవాడ, చీరాల, బాప ట్ల ను కలుపుతూ ఇంటర్‌సిటీ రైలు ఆవశ్యకతను నొక్కి చెప్పారు. జిల్లా కేంద్రమైన బాపట్లను విజయవాడ-గూడూ రు బ్రాడ్ గేజ్ లైన్ కు అనుసంధానం చేసేందుకు ఈ లైన్ ను మరో 45 కి.మీ పొడిగించాలని విజయవాడ, బెంగ ళూరు మధ్య ఒక సూపర్ ఫాస్ట్ రైలు, బాపట్లలో షెడ్యూల్ స్టాప్‌తో ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను హైలైట్ చేశారు.ఈ సదుపాయలు వీలైనంత తొందరగా అందుబాటు లోకి వస్తే బాపట్ల జిల్లాలో వ్యాపార, వాణిజ్యంతో సహా అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతిని ఇది అంచనా వేస్తోంది,ఈ ప్రాంతం లోని వ్యాపారాలు, ఉద్యోగులు, నివాసితుల పెరుగుతున్న రవాణా అవసరాలను కూడా తీర్చగలదు, అని ఎంపీ తెలిపారు.

# ఇసుక సమస్య పరిష్కరించాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక హామీని వెంటనే అమలుచేయాలి... ఇసుక విషయంలో ప్రభుత్వం మాటలు గొప్ప చేతల్లో విఫలం అయ్యారని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ విమర్శించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇసుకసమస్య జరుగుతున్నా ధర్నాలో భాగంగా రేపల్లె తాహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి తాహసిల్దార్ ఎం. శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుకలో దోపిడీ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నపుడు విమర్శించినా కూటమిప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. 100రోజులా పాలన పూర్త యిందని సభలు నిర్వహిస్తున్న ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఇసుక లేకపోవటం వల్ల ఉపాధి కోల్పోతున్న భవన నిర్మాణకార్మికులు బాధలు, ఉచితఇసుక అని ప్రచారం చేస్తు వివిధ చార్జీలు పేరుతో వేలరూపాయలు ప్రజల దగ్గరా వసులు చేస్తున్నా ఇబ్బందులు కనపడకపోవడం శోచనీ యమని విమర్శించారు.కొత్త ప్రభుత్వం మీద ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయని వెంటనే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రేపల్లెకు ట్రాక్టర్ ఇసుక 5000 నుంచి 6000 రూపాయలకు దళారు లు అమ్ముకుం టున్నారని ఆరోపి ంచారు. కానీ ఇసుక అందు బాటులో లేకపోవడం వల్ల రాష్ట్రంలో ప్రజల ఇబ్బందులు గుర్తించి నూతన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఇతర అను బంధ పార్టీలా పెద్దలు తక్షణం చిత్తశుద్ధితో ఉచిత ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశా రు.ఈ ధర్నాలో సిపిఎం పార్టీ నేతలు వై.కిషోర్,కె. ఆశీర్వాదం,కే. గోపి,వి.మావో, కే.రమేష్, డి.అగస్టిన్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.ధర్మరాజు, చిట్టిబాబు, బాబురావు పాల్గొన్నారు.

# 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ధాన్య సేకరణపై అనుబంధ శాఖల అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతుల సంక్షేమ కొరకు ప్రభుత్వం మద్దతు ధర ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రైతులకు నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు.అక్రమాలు, పొరపాట్లు, తప్పులు జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. నవంబర్ నుంచి ధాన్యం సేకరణ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 2.17 లక్షల ఎకరాలలో ధాన్యం పంటలు సాగుతున్నాయన్నారు. సగటున 5.64 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. గతేడాది 29 వేల మెట్రిక్ ధర టన్నులు రైతుల నుంచి సేకరించామన్నారు. ప్రస్తుతం రైతులకు మద్దతు ధర కల్పించాలని ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో కనీసం 50 వేల మెట్రిక్ టన్నులు సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించిందని చెప్పారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ చంద్రశేఖర్, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలవానిపాలెం నూతన విస్తీర్ణ అధికారిగా ఏ.ఎలీషా బాబు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: (ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్) నూతన విస్తీర్ణ అధికారిగా ఏ.ఎలీషా బాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కర్లపాలెం లో విధులు నిర్వహించారు.పిట్టలవానిపాలెంలో ఇఓపిఆర్డి గా విధులు నిర్వహించిన కే పద్మజ బదిలీలో భాగంగా అమరావతి వెళ్లారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధికంగా విచ్చేసి వారి యొక్క సమస్యలను అర్జీల రూపం లో స్థానిక ఎమ్మెల్యే కి అందజేశారు. మండల ప్రజలతో మాట్లాడుతూ ఎవరికైనా ఎటువంటి సమస్యలు వచ్చిన వారి సమస్యలు పరిష్కరిస్తానని ప్రతి ఒక్కరికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సులపై అవగాహన



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు రామాం జనేయులు అధ్యక్షతన వృతి విద్య కోర్సులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవృతి విద్య కోర్సులో భాగంగా బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ తదితర కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 6న ఉచిత కంటి వైద్య శిబిరం

దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీ ఆదివారం దొనకొండలోని ఆర్‌సియం స్కూల్ ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, ప్రకాశం జిల్లా అందత్వ నివారణ శాఖ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారని మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయో గించుకొని కంటి వైద్య పరీక్షలు చేయిం చుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు.

## శ్రీనివాసరావుని కలిసిన మల్లయ్య



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన టి.ఎన్.టీ.యు.సి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుని ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రకాశంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి, బ్రిడ్జీల పనుల పూర్తికి చర్యలు తీసుకుంటాం

**- ఎంపి మాగుంటకు రైల్వే జనరల్ మేనేజరు హామీ -**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడలోని రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో పార్లమెంటు సభ్యులతో రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సమక్షంలో రైల్వే అధికారులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. పలు సమస్యలపై మాట్లాడారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలను లేవనెత్తారు. రైల్వే జనరల్ మేనేజరు విజయవాడ డివిజనల్ మేనేజరు సానుకూలంగా స్పందించి అన్ని పనులు పూర్తికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

1.ఒంగోలు టు దొనకొండ నూతన రైలుమార్గం,

2.కంభం టు పోరుమామిళ్ళ నూతన రైలుమార్గం,

3.నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణం సత్వర పూర్తితోపాటు

4.పొదిలి, మర్రిపూడి స్టేషన్లను సదరు రెండు పట్టణాలకు దూరంగా కాకుండా దగ్గరగా నిర్మాణం,

5.అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు, 5 రైల్ ఓవర్ బ్రిడ్జీలు - 3 లిమిటెడ్ సబ్ వేలు నిర్మాణం. ముఖ్యంగా ఒంగోలు స్టేషన్ అగ్రహారం గేటు ఎల్‌సీ నం. 207 వద్ద లిమిటెడ్ సబ్ వే సత్వర నిర్మాణంతోపాటు

6. ఒంగోలులో రైల్వే స్థలంలో ఇండ్లు నిర్మించుకొన్న గుడిసెవాసుల స్థలాల సమస్యను పరిష్కరించాలి

7. ఒంగోలు లో కేరళ ఎక్స్‌ప్రెస్, అయోధ్య-రామేశ్వరం స్పెషల్ ట్రైన్‌తో పాటు టంగుటూరు, సింగరాయకొండ, దొనకొండ, కురిచేడు స్టేషన్‌లలో పలు రైళ్లు నిలపాలి

8. సేతు బంధన్, గతి శక్తి ప్రాజెక్ట్‌లలో నిర్మిస్తున్న పలు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు త్వరతగతిన పూర్తి చెయ్యాలి.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**పంచాయతీరాజ్‌శాఖ అధికారుల శిక్షణలో జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా**




ఒంగోలు, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయడంలో ఎంపిడిఓలు, ఈఓ పిఆర్ అండ్ ఆర్డి అధికారులు కృషి చేయాలని జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు పోలీసు శిక్షణా కేంద్రంలో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో డిఎల్‌పి.ఓలు, ఎం.పి.డి.ఓలు, ఈఓ పిఆర్ అండ్ ఆర్డి అధికారులకు మూడురోజుల పాటు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిధిగా పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నుండి మూడు రోజుల పాటు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో ఉద్యోగ రీత్యా అనుభవం వున్న వారు కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు వున్నారని, ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించే అంశాల గురించి తెలిసిన విషయాలైతే అప్ డేట్ చేసుకోవడం, తెలియని విషయాలను తెలుసుకోవడం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో వుంచుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం వుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసరావు, డి.ఎల్.పిఓలు, ఎం.పి.డి.ఓలు, ఈఓపిఆర్‌అండ్ ఆర్డి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పైసా కొట్టు.... సర్టిఫికెట్ పట్టు

**తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ప్రజలను జలగల్ల**

**పీక్కుతింటున్న అధికారులు ధర్నా చేసిన టీడీపీ జనసేన నాయకులు**





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం లో ప్రతి పనికి ఒక రేటు కేటాయించి ప్రజలను జలగల్ల పిక్కొని తింటున్నారు, విద్యార్థులకు చదువులకు కావలసిన క్యాస్ట్, ఇన్కమ్, నేటివిటి, ధ్రువపత్రాలకు కూడా రూ.500లు ఇస్తేనే సంతకం చేస్తున్నారు లేదంటే ఆ సర్టిఫికెట్స్ అక్కడే ఉంటాయి, విఆర్‌ఓలు, డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేసి పంపించిన తహసీల్దార్ జయవర్ధన్ చేయి తడపనిదే సంతకం ముందుకు సాగే ప్రసక్తే లేదని బిస్మించుకొని కూర్చున్నాడు, విద్యార్థుల తల్లి తండ్రులు సర్టిఫికెట్స్ కూడా డబ్బులు ఇవ్వాలని ప్రశ్నిస్తే ఇక్కడికి తహసీల్దార్ గా వచ్చేందుకు లక్షలు వెచ్చించి వచ్చినట్లు బహిరంగంగా చెప్తున్నాడు, తహసీల్దార్ కంప్యూటర్ ఆపరేటర్ ను తన రూమ్ లో తన సమీపంలో పెట్టుకొని డబ్బులు ఇచ్చిన వారికే అప్రూవల్ కొట్టేలా ఏర్పారుచుకొని ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నాడు, తహసీల్దార్ బరితెగించి కార్యాలయంలో చిన్నపాటి ఉద్యోగి చేత వసూలు చేపిస్తు దండుకుంటున్నాడు, తర్లుపాడు గ్రామానికి చెందిన సయ్యద్ అల్లాబక్షు తన కుమార్తె రహీమున్ డిఎస్‌సి పరీక్షల కొరకు రెసిడెన్సీయల్ సర్టిఫికెట్ అక్టోబర్ ఒకటవ తేదీ న దరఖాస్తు చేసుకుంది విఆర్‌ఓ నూనె విజయ భాస్కర్ రెడ్డి దరఖాస్తును పరిశీలించి నివేదికను తహసీల్దార్‌కు పంపించారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ విజయ కుమార్ పరిశీలించి సంతకం చేసి తహసీల్దార్ సంతకం కోసం ఫైల్ పెట్టారు. తహసీల్దార్ సంతకం పెట్టాలంటే రూ.500లు ఇస్తేనే పెడతా అని బిస్మించుకొని కూర్చోవడంతో అల్లాబక్షు ఈ విషయాన్ని పత్రిక విలేకరులకు తెలియపర్చగా తహసీల్దార్‌కు డబ్బులు ఇస్తూ ఫోటో తీయబోగా విలేకరులు ఫైల్ ఇసిరి వేసి అల్లాబక్షును గెంటివేసాడు. ఈవిషయం టీడీపీ జనసేన నాయకులకు సమాచారం అందడంతో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అవినీతి తహసీల్దార్ డౌన్ డౌన్ అంటూ ధర్నా చేశారు. ఎట్టకేలకు ధర్నా చేస్తున్న కూటమి నాయకుల వద్దకు వచ్చి తప్పు అయిందంటూ సయ్యద్ రహీమున్ రెసిడెన్సీయల్ సర్టిఫికెట్ మీద సంతకం చేసి ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ఒక విద్యార్థికి ఆర్మీలో ఉద్యోగం వచ్చిందని కౌంటర్ సర్టిఫికెట్ కోసం తన చుట్టూ 4రోజులు తిప్పుకున్నాడని, తర్లుపాడు గ్రామములో ఒకరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ కోసం డబ్బులు డిమ్యాండ్ చేసాడని ఆరోపణలు ఉన్నాయి అని ఈ అవినీతి తహసీల్దార్ జయవర్ధన్‌పై చర్యలు తీసుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రినాధ్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, వాణిజ్యవిభాగం సభ్యులు పుచ్చనూతల గోపినాధ్, మాజీ కోప్షన్ అఫ్రోజ్, టీడీపీ నాయకులు షేక్ ఖాసీంవలి, పొదిలి కృష్ణ, సయ్యద్ పీరా, జనసేన నాయకులు సిద్ధం భాస్కర్, మువ్వా సురేష్, జి.బాలరాజుతో 20 మంది పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడ సచివాలయంలోని మినిస్టర్స్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించాలని వారిని కోరగా అందుకు లోకేష్ సానుకూలంగా స్పందించారు.

# విద్యుత్ ఉపకేంద్రాలు తనిఖీ చేసిన అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం, కోవిలంపాడు విద్యుత్ ఉపకేంద్రాలను శుక్రవారం విద్యుత్తు కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.వీరయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకేంద్రాలలో విద్యుత్ ట్రాన్స ఫార్మర్ బూస్టర్ ఇతర పరికరాలను పరిశీలించారు. అనంతరం ఉపకేంద్రాల పరిధిలో సామర్థ్యత అదేవిధంగా వినియోగిస్తున్న విద్యుత్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్తు సిబ్బంది రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో విద్యుత్ పంపిణీ చేయాలని అదేవిధంగా మండలం నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సమస్యలు పరిష్కరించాలని సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఇ వీరయ్య వెంట డిఇ ఆర్.ఉమాకాంత్, విద్యుత్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# గాయత్రీ దేవిగా పూజలందుకున్న అమ్మవారు



పంగులూరు, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రులలో భాగంగా రెండో రోజైన శుక్రవారం అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. మండల కేంద్రమైన పంగులూరులోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గాయత్రీ దేవి గా పూజలు నిర్వహించారు. ముప్పవరంలోని శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం వారు దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు గాయత్రీ దేవి అలంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ప్రధాన నిర్వాహకులు యామిని నాగేశ్వరరావు లక్ష్మీకాంతమ్మ గారి ఆధ్వర్యంలో అర్చకులు సర్వేపల్లి దివ్య రూపాచారి గారి చేతుల మీదుగా నిర్వహించిన గాయత్రీ హెూమము కుంకుమార్చన శ్రీచక్ర మీరు అభిషేకము హారతి మంత్రపుష్పము మరియు ప్రత్యేక పూజలు భక్తులు విశేషంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన నిర్వాహకులు యామిని నాగేశ్వరరావు మాట్లాడుతూ దేవస్థానము నందు దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించు తలపెట్టామని ఈనెల శివన్నవరాత్రుల్లో చివరి రోజు అయిన 12 వ తారీకు వరకు నిర్విఘ్నంగా పూజలు నిర్వహిస్తున్నామని ఈ ఈ పూజా కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు.

# భువనేశ్వరి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయములో 53వ దేవి శరన్నవరాత్రి మహెూత్సవ సందర్భంగా రెండవ రోజు ఉదయం కలశపూజ లలితా సహస్రనామ స్తోత్ర ,దేవీ ఖడ్గమాలస్తోత్రం, అష్టోత్తర పూజ తదనంతరం గణపతి ,నవగ్రహ, వాసవీ త్రిపుర భైరవి సహిత లలిత త్రిపుర సుందరి హెూమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉడత్తు సురేష్,సుభాషిణి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారు భువనేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కార్యక్రమాలను పాలకమండలి చైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వరరావు నేతృత్వంలో సభ్యులు పర్యవేక్షించారు.

**దత్తపాదుక క్షేత్రంలో....** పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల ధన్వంతటి దత్త పాదుకా క్షేత్రంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ నిర్వహకులు నాగ సూరి హనుమంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు అత్తోట భాస్కర ఫణికుమార్ శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న తెలుగుదేశం యువనాయకులు
శ్రీ దామచర్ల సత్య గారికి
ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్
కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయుచున్న
డా॥ నూకసాని బాలాజి గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ హర్షిణి విద్యాసంస్థలు
✦ ఒంగోలు ✦ మార్టూరు ✦ అద్దంకి ✦ ఏడుగుండ్లపాడు

# నలుగురు గంజాయి విక్రయదారులు అరెస్టు

## 1.200 కిలోల సరుకు స్వాధీనం – నర్సీపట్నం నుంచి అద్దంకి గంజాయి సరఫరా

## అమ్మకందార్లపై ప్రత్యేక దృష్టి – వివరాలు వెల్లడించిన సీఐ కృష్ణయ్య



అద్దంకి మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నుంచి అద్దంకి తీసుకొచ్చి పట్టణ పరిసరాల్లో గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకుల్ని పోలీసులు అరెస్టు చేశారు. వీరినుంచి 1200 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకు విలువ సుమారు రూ.7,200ల వరకు ఉంటుంది. ఆ మేరకు అద్దంకి సీఐపి.కృష్ణయ్య శుక్రవారం రాత్రి వివరాలు వెల్లడించారు. మార్టూరు మండలం నాగరాజుపల్లికి చెందిన బిళ్లా ప్రకాష్, ప్రకాశం జిల్లా తాళ్లూరుకు చెందిన చేజెర్ల ఫణిధర్,అద్దంకి పట్టణానికి చెందిన దేవరకొండ బాలహరీష్, పరుచూరి బాలచంద్ స్నేహితులు. ప్రకాష్, బాలహరీష్ ఇంటర్ చదవగా ఫణిదర్ బీటెక్,రాజాచందు ఎంబీఏ పూర్తి చేశారు. వ్యసనాలకు బానిసలైన యువకులు తేలిగ్గా డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో గంజాయి అమ్మకాలు చేపట్టారు. అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ వెనుక తాళ్లూరుకు చెందిన చేజర్ల ఫణిదర్ హన్విక దుకాణం, అతని స్నేహితుడైన దేవరకొండ బాలహరీష్ కృష్ణ టాటూ దుకాణాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారం సక్రమంగా జగరక పోవటంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. గంజాయి వ్యాపారంతో సమస్యల నుంచి బయట పడొచ్చని భావించారు. బాలహరీష్ కు గతంలో పరిచయం ఉన్న బిళ్లా ప్రకాష్ ను సంప్రదించారు. నర్సీపట్నం నుంచి తాను జరుపుతున్న గంజాయి దందాను వీరికి అలవాటు చేశాడు..వీరితో పాటు అద్దంకి పట్టణం పోతురాజుగండి వద్ద మెకానిక్ గా పని చేస్తున్న పరుచూరి రాజాచంద్ కుటుంబ సమస్యలతో గంజాయికు అలవాటు పడ్డాడు. బొగ్గులకొండ వద్దగల స్వామీజితో పరిచయం ఏర్పరచుకున్నాడు. అతని నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నాడు. ఇప్పటికే అద్దంకిలో గంజాయి అమ్మకం చేస్తున్న ఫణీదర్, బాలహరీష్లతో పాటు మరికొందరికి అమ్ముతున్నాడు.

**ముందస్తు సమాచారంతో నిందితులు అరెస్టు**

ముందుగా అందిన సమాచారంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్లాస్టిక్ డబ్బాలో గంజాయి ఉంచి విక్రయిస్తున్న నలుగురు నిందితులను పోలీసులు గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1.200 కిలోల గంజాయి నిల్వను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఉపయోగిస్తున్న చరవాణి ఆధారంగా మరికొంత మంది గంజాయి విక్రయందారులు, వినియోగదారులను అదుపులోకి తీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు. సమావేశంలో ఎస్ఐలు ఖాదర్ బాషా, ప్రవీణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా తర్వాతే ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ బిల్లులకు చెల్లింపులు

## – దళిత నేత నీలం నాగేంద్రకు తెలిపిన సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కన్నబాబు –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓట్‌ఆన్‌అకౌంట్ బడ్జెట్ వల్లే ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగిందని, పది రోజుల్లో రూ 14 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కన్నబాబు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు తెలిపారు. శుక్రవారం నీలం నాగేంద్రరావు, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగలు సెక్రటేరియట్లో కన్నబాబును కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లుల్లో కేంద్ర ప్రభుత్వం తన వాటా 50 శాతం నిధుల్ని రాష్ట్రానికి పంపిందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 50 శాతం నిధులను 9 నెలలుగా చెల్లించ లేదన్నారు. ఫలితంగా హత్య, అత్యాచారం, బలవన్మరణాలకు గురైన కేసుల్లో బాధితుల కుటుంబాలకు రిలీఫ్ ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ఎస్సీ ఎస్టీ స్పెషల్ మంత్లీ పెన్షన్ కి కూడా డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో 7రోజులకే బాధితులకు రిలీఫ్ ఇవ్వాల్సి ఉందని, అయితే 9 నెలలు గడిచినా, రిలీఫ్ ఇవ్వలేదన్నారు. నీలం నాగేంద్ర రావు, సుజన్ మాదిగలు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్న కన్నబాబు మాట్లాడుతూ రిలీఫ్ బిల్లుల మంజూరులో అనివార్యంగా జాప్యం జరిగిందని అంగీకరించారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ వల్ల ఆలస్యమైందన్నారు. ఎస్సీ ఎస్టీ రిలీఫ్



బిల్లుల్ని క్లియర్ చేసేందుకు రాష్ట్రంలో రూ 28 కోట్ల రూపాయల నిధులు అవసరత ఉందన్నారు.

నవంబరు మూడో వారంలో రూ 14 కోట్ల రూపాయలు గ్రాంట్ రిలీజ్ చేస్తామని కన్నబాబు తెలిపారు. మిగిలిన 14 కోట్ల రూపాయలను కూడా వీలైనంత త్వరగా మంజూరు చేసి, ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లుల్ని క్లియర్ చేస్తామన్నారు.

# పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి : కలెక్టర్

## – శిశు గృహలో నలుగురు పిల్లలను దత్తత తల్లిదండ్రులకు అప్పగింత

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల దంపతులకు దత్తత ఇవ్వడం జరిగింది. ఒంగోలు శిశు గృహలో ఆశ్రమం పొందుతున్న నలుగురు పిల్లలను దత్తత తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ దత్తత తల్లిదండ్రులు బెంగుళూరు, హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ రంగాల్లో స్థిరపడి సెంట్రల్ అడప్షన్ రిసోర్స్ అథారిటీలో అన్‌లైన్ పోర్టల్ ద్వారా 2021 సంవత్సరంలో నమోదు చేసుకున్నారు. వారి సిన్సియారిటీ ప్రకారం శిశు గృహలోని పిల్లలను ఎంచుకున్నారు. ఈ చిన్నారులు ఎంతో చూడచక్కగా ఉన్నారు, వారి భవిష్యత్తు తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తల్లిదండ్రులకు సూచించారు. దత్తత తల్లిదండ్రులు కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. దినేష్ కుమార్, లక్ష్మి, మేనేజర్ రఫా హేరియట్ తదితరులు పాల్గొన్నారు.









# బూచేపల్లి సభ తుస్

- నేతల ప్రసంగం మధ్యలో వెళ్లిపోయిన కార్యకర్తలు
- సభపరిసర ప్రాంతంలో కార్యకర్తలు మద్యం మత్తులో వీరంగం
- క్రమశిక్షణ మరిచి సభ వద్ద వీలలు, కేకలు
- కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి పేర్ని నాని
- ప్రకాశంలో వైసిపికి పూర్వ వైభవం తీసుకొద్దామని సభలో నేతలు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షునిగా బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవ సభ అనుకున్నంత స్థాయిలో జరగలేదు. జిల్లావ్యాప్తంగా జన సమీకరణ చేపట్టినప్పటికీ సభ నిండుదనానికి నోచుకోలేదు. వక్తల ప్రసంగాల మధ్యలోనే కార్యకర్తలు సభ నుండి వెనుతిరిగారు. శుక్రవారం ఒంగోలులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు పేర్ని నాని, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునతో పాటు వైపాలెం శాసనసభ్యులు తాడిపర్తి చంద్రశేఖర్, జిల్లా మాజీశాసనసభ్యులు, ఇన్‌చార్జ్, ముఖ్యనేతలు తరలివచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన తర్వాత వైసిపి జిల్లాలో చతికల పడింది. బాలినేని పార్టీ వీడటం, తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల దృష్ట్యా వైసిపి జిల్లా రథ సారథిగా బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డిని అధిష్టానం నియమిం చింది. ఈక్రమంలో ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించా లని భావించిన బూచేపల్లి జిల్లావ్యాప్తంగా జనసమీకరణ చేపట్టారు. కాని అనుకున్నంత స్థాయిలో పార్టీశ్రేణులు సభకు తరలిరాలేదనేది స్పష్టంగా తెలుస్తోంది.

**సభ మధ్యలోనే ఇంటి బాట...**

సభ మధ్యలోనే కార్యకర్తలు ఇంటి బాట పట్టారు. బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి ప్రసంగం సమయంలో కార్యకర్తలు వెనుతిరిగారు. తర్వాత జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి పేర్ని నాని ప్రసంగాల సమయంలో సభ పల్చగా కనిపించింది. నాయకులు, కార్యకర్తలు, మహిళలు వెళ్లిపోతుండటంతో వక్తలు కూడా అసహనానికి గురైయ్యారు. వెళ్లిపోవద్దు అంటూ ప్రసంగాలు ఆపి మరి కార్యకర్తలకు సూచించిన సందర్భాలు సభలో కనిపించాయి.

**రెడ్ బుల్ తాగొచ్చారా....?**

కార్యకర్తలపై మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. సభ ముందు ఉన్న కార్యకర్తలు ఈలలు, కేకలు, నినాదాలు చేస్తుండటంతో ఆగ్రహించిన మాజీ మంత్రి రెడ్ బుల్ తాగొచ్చారా...? అంటూ కార్యకర్తలను మందలించారు. దీంతో కార్యకర్తలు పేర్ని నాని మాటలకు కొంత అసహానానికి గురైయ్యారు. కార్యకర్తల్లో జోష్ పెంచేలా ప్రసంగాలు చేయాలనుకున్నప్పటికీ ఆ స్థాయిలో నేతలు ఎవ్వరూ మాట్లాడలేకపోవడం గమనర్హం.

# ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం

## పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డిని సన్మానించిన సిబ్బంది



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం అని పామూరు పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి అన్నారు. బదిలీ మీద సి.ఎస్.పురంకు వెళ్లిన సందర్భంగా ఆయనకు శుక్రవారం సాయంత్రం పంచాయతీ కార్యాలయంలో అభినందనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రతి ఉద్యోగి బదిలీ అవ్వాల్సిందే అన్నారు. ఐదు సంవత్సరాలపాటు తనకు సహకరించిన పంచాయతీ సిబ్బందికి పట్టణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు మేజర్ పంచాయతీ పట్టణంలో పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారన్నారు. పంచాయతీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.మురళి, రజనీ కాంత్, మహేష్, వీరాస్వామి, బండారు బాబు, జిలాని, నారాయణ, వెంకటే శ్వర్లు, తిరుపాలు, మేజర్ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్లొమా ఇన్ సిఎస్ఇ విద్యార్థులకు కోడింగ్ పై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థుల ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించేందుకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ నందు పైథాన్ ప్రోగ్రామింగ్ ఉపయోగించి డేటా హ్యాండ్లింగ్ విజువలైజేషన్ పై మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈ వర్క్ షాప్ గురువారం ప్రారంభమై 90 మంది డిప్లొమా మూడవ సంవత్సరం కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరవుతున్నారు. ఎంతో అనుభవం ఉన్న ప్రొఫెసర్ నాగళ్ల సుధాకర్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనే డిప్లొమా విద్యార్థులు కోడింగ్ సెషన్ల సమయంలో చాలా ఆసక్తిని కనబరుస్తున్నారు. అదనంగా మరికొంత మంది సిబ్బంది ఏకకాలంలో హాజరయ్యారని తెలిపారు.

## ప్రభుత్వం అందించే రాయితీలతో జీవనోపాధి పెంపొందించుకోవాలి



నగరం, మేజర్‌న్యూస్: యానాది, మత్స్యకారులకు ప్రభుత్వం అందించే రాయితీలు వారి జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా మత్స్యశాఖ ఎడి సైదా నాయక్ అన్నారు. మండల కేంద్రమైన నగరం ఎస్టీ కాలనీలో ఆయన మ్యాక్స్ యాక్ట్ మేరకు కాల్వలు, చెరువులు, నదుల్లో వేటచేసి చేపల వ్యాపారం చేసుకోవడానికి ద్విచక్రవాహనాలు, వలలు అందించేందుకు సంఘాలు ఏర్పాటు చేసికోవాలని కోరారు. అందుకు అవసరమైన వస్తుసామగ్రిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో యానాది సంఘ నాయకులు కొమరగిరి నాగేశ్వరరావు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు ఎంపీడీవోగా ఎస్ వి రమణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి గా ఎస్ వి రమణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈమె ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపిడిఓ గా పనిచేసిన గుమ్మా చంద్రశేఖర్ గురువారం పొన్నూరు మండలానికి బదిలీ కావడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రమణను ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు దుశ్శాలువాలతో, పూలబొకేలతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో ఏవో జలజ,కార్యాలయ సిబ్బంది,పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలపై అవగాహన సదస్సు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర టీడీపీ సూచనలతో రాష్ట్ర రెవెన్యూ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు ఐదో తేదీ శని వారం సాయంత్రం 3 గంటి రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల పై అవగాహన సదస్సు జరుగును.ఈ సమావేశంనకు నియోజకవర్గంలో వున్న రాష్ట్ర,జిల్లా నేతలు,మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు, అనుబంధ సంఘాల అధ్యక్ష,ప్రదాన కార్యదర్శిలు, క్లస్టర్,యూనిట్,బూత్ కన్వీనర్లు, గ్రామ,వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రతినిధి జీవి నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు.

# మేమేం పాపం చేశాం.... మాకు పని కల్పించరా?




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు పని కల్పిస్తూ వారి జీవనానికి దోహద పడుతుందని ప్రవేశ పెట్టిన పథకం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.కానీ ఈ పథకం ద్వారా ఉపాధి కూలీ లకు పని కల్పించకుండా నిర్లక్ష్యం చేశారు ఉపాధిహామీ అధికారులు. పుల్లలచెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో మొత్తం 478 జాబ్ కార్డు లు ఉండగా గత మూడు సంవత్సరాలలో ఒక్క పనిదినం కల్పించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ గ్రామంలో చివరి సారిగా మార్చి 2021 న పని జరిగింది.అప్పటి నుంచి నేటి వరకు మూడు ఆర్థిక సంవత్సరాలు అయినా పని ఎందుకు కల్పించడంలేదని ముటుకుల గ్రామమునకు చెందిన ఉపాధి కూలీలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.అధికారులకు ముటుకుల గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు గుర్తున్నారా లేరా అని అడుగుతు న్నా రు.ఒక్క జాబ్ జార్డు కు 100 పని దినాల చొప్పున మూడు సంవత్సరాలకు 300 పనిదినాలు ఎవరు తిరిగి ఇస్తారు అని అంటున్నారు. మూడు సంవత్సరాలకు ఒక్కొక్క జాబ్ కార్డు కి 75000 రూపాయల అలాగే గ్రామం మొత్తం 478 జాబ్ కార్డులకు 3కోట్ల 58లక్షల 50 వేల రూపాయలు ఉపాధిహామి పథకం ద్వారా కూలీలు లబ్ధిపొందాల్సి ఉండగా ఉపాధి హామి అధికారుల నిర్లక్ష్యం వలన ఒక్క రూపాయి లబ్ధి పొందలేక పోయారని వాపోతున్నారు. ఈ నష్టాన్ని ఎవరు తీర్చాలని ముటుకుల గ్రామ ఉపాధిహామీ పథకం కూలీలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# కిట్స్‌లో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దారవీడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి.అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సెకండ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవేర్నెస్ కలిగించారు. అలానే సెల్ ఫోన్స్ వాడకూడదు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్ఎస్ఎస్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వాకర్స్ డిఈ ఐజయ్యాకు ఘన సన్మానం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ డిఈ ఐజయ్య బదిలీపై వెళ్తున్న సందర్భంగా చీరాల మున్సిపల్ రోటరీ క్లబ్ హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ నాడు-నేడు కింద స్కూల్స్ ని స్థానిక శాసనసభ్యుల సహకారంతో పట్టణాన్ని సగర్వంగా సుందరంగా తీర్చిదిద్దారన్నారు.చీరాలలోని హైస్కూల్ నందు పురుషులకు, మహిళలకు, జిమ్, పార్క్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు సహకరించారన్నారు. అలాగే అంబేద్కర్ విగ్రహం, మాజీ మంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహం,కోర్టు వద్ద కుందేరుకి ఫెన్సింగ్ వంటి అభివృద్ధి పనులు చేశారన్నారు. చీరాల పట్టణ అభివృద్ధికి ఐసయ్యా చేసిన కృషిని కొనియాడారు. వాడరేవు అభివృద్ధికి ఐసయ్య చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలు దాసు రామకృష్ణ, చారుగుల్ల గురుప్రసాద్, డివి సురేష్, నారాయణ మూర్తి, వీరాంజనేయులు, గుర్రం బదిరి, తిరుపతిరావు, చింతా రమేష్, దరియా సాహెబ్, రామదాసు, బాలగంగాధర్, చంద్ర, మోహన్ రావు, వెంకటేశ్వర్లు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ లను తనిఖీ చేయాలి: విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ ప్రతి స్కాన్ సెంటర్ నందు పిసిపి ఎన్ డి టి యాక్ట్ బోర్డు తప్పకుండా ప్రదర్శించాలని క్వాలిపై డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా స్కానింగ్ తీయరాదని పిసిపి ఎన్ డి టి యాక్ట్ కు విరుద్ధంగా చర్య లకు పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవని, ఆడపి ల్లల ప్రాముఖ్యతను గూర్చి ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పి ంచాలని కోరారు. డి ఐ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు, డిపిఎ మ్ఓ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, ఆర్ బి ఎస్ కే పీవోడాక్టర్ సౌజ న్య, గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతీ వైష్ణవి, జనరల్ ఫిజిషి యన్ డాక్టర్ శ్రీకాంత్, ఎన్జీవో మహమ్మద్ ఖాన్, ఎన్జీవో ప్రసాదరావు, డిప్యూ టీ డెమోబి మరియమ్మ, హెచ్ ఈ అరుణ పాల్గొన్నారు.

# చిరస్మరణీయులు వెలగపూడి: డాక్టర్ పి సి సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్లకు పట్టణ శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యులు ప్రథమ మున్సిపల్ చైర్మన్ వెలగపూడి సుబ్బారావు. వెలగపూడి 67 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రకళ పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ ఆయన రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు విశేషంగా కృషి చేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన న్యాయవాదిగా ఆయన ఖ్యాతి గడించారు. సరస్వతి స్మారక విద్యాసంస్థల కోసం పట్టణం నడిబొడ్డున అర ఎకరం స్థలాన్ని దానం చేశారు. వ్యవసాయ కళాశాల,అర్బన్ బ్యాంక్, ఏవివి పాఠశాల,రోటరీ క్లబ్ వంటి పలు సంస్థల స్థాపనలో ఆయన పాత్ర అద్వితీయమైనది. ఆయన త్యాగం నిరుపమానమైనది. వారి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది అని తెలియజేశారు.ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నజీర్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని జంతు జాతుల పరిరక్షణ అవసరం



నగరం, మేజర్‌న్యూస్: జీవావరణంలో ప్రతి జీవికి ప్రాధాన్యత వుందని, పర్యావరణంలో అన్ని జంతువులను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. శుక్రవారం జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కళాశాల జంతుశాస్త్ర మ్యూజియంలో జంతు జాతుల ప్రదర్శనను హరికృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, జంతుశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ కె. సురేష్‌బాబు, అధ్యాపకులు బి. అనూ రాధ, సిహెచ్. సుధీర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



నగరం, మేజర్‌న్యూస్: దేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా మండల కేంద్రమైన నగరం శివారు ఇంకొల్లువారిపాలెం కమ్యూనిటీ హాలు వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. విగ్రహ దాతలు నల్లూరి సుబ్రహ్మణ్యం-లక్ష్మీ దంపతులు పాల్గొ న్న పూజాకార్యక్రమాన్ని రమేష్ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో విశేష పూజలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బండ్రెడ్డి పవన్‌కుమార్, నల్లూరి మణి, ఇంకొల్లు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమా ర్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# రెవిన్యూ డివిజన్ అధికారిణిగా దేవరకొండ అఖిల బాధ్యతలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారిగా దేవరకొండ అఖిల శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు చీరాలలో రెవెన్యూ డివిజన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ రెడ్డి బదిలీపై వెళ్లారు. అనంతరం రెవిన్యూ డివిజనల్ సిబ్బంది సూర్య నారాయణ రెడ్డికి వీడ్కోలు చెబుతూ నూతనంగా వచ్చిన దేవరకొండ అఖిలను కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమంలో రెవిన్యూ డివి జనల్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ పంటలు పరిశీలన




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో రైతులు ఖరీఫ్‌లో సాగుచేసి ఈక్రాప్ చేయించుకున్న పంటలను మండల వ్యవసాయాధికారి ఎండి ఫరూక్ శుక్రవారం క్షేత్ర పరిశీలన చేశారు. మండలంలోని పులిపాడు, పసుపుగల్లు, పోలవరం గ్రామాల్లో ఖరీఫ్ లో సాగుచేసిన కంది, మొక్కజొన్న, మిరప, వరి తదితర పంటలను ఎటి క్షేత్ర పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ గ్రామ సహాయకులు నమోదు చేసిన పంటల రికార్డులను, పంటలను క్షేత్ర పరిశీలన చేసి సూపర్ చెక్ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి ఫరూక్ తెలిపారు. పంటలు సాగు చేసి ఈ క్రాప్ నమోదు చేసుకోని రైతులు త్వరగా ఆర్‌ఎస్కేలో పనిచేస్తున్న వ్యవసాయ గ్రామ సహాయకులు ద్వారా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట పై గ్రామాల వ్యవసాయ గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



కొమరోలు, మేజర్‌న్యూస్: నేడు శనివారం ఉదయం 10.30లకు కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కామురి అమూల్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ హాజరుకానునందున మండలంలోని ఆయా శాఖల అధికారులు అందరూ సమగ్ర నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని, ప్రాముఖ్యంగా గత సర్వసభ్య సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను, ప్రస్తుతం జరుగుతున్న సర్వసభ్య సమావేశంలో ఏఏ సమస్యలు పరిష్కరించారో, వాటిలో ఇంకా ఏవి చేయాల్సి ఉందో సభ దృష్టికి సమగ్రంగా నివేదించాల్సి ఉంటుందని, కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక సర్వసభ్య సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మరిపుగుంట్లలో గ్రామసభ




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి 2025- 26 సంవత్సరానికి మరపగుంట్ల పంచాయతీలో పనులు గుర్తింపు కొరకు గ్రామసభలను శుక్రవారం నిర్వహించారు. ఈ గ్రామసభలో ఉపాధి హామీ పథకంలో చేసే వివిధ రకాల పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ కేలం రాజేశ్వరి, నాయకులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, సానా జయపాల్ రెడ్డి, ఒంగోలు శ్రీనివాసులు, యడ్ల కొండా రెడ్డి, ఏపిఓ శ్రీనివాస్ నాయక్, ఇసి మనోహర్, టెక్నీకల్ అసిస్టెంట్ జోయల్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కేలం బాలిరెడ్డి, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు పాల్గన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు మండల సర్వసభ్య సమా వేశం నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశా నికి జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీపీ కోరారు.

# శ్రీ శైలపుత్రి దేవిగా అమ్మవారు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేవిశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం శ్రీ వాసవి మాత అమ్మవారు శ్రీశైలపుత్రీ దేవి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించింది.అమ్మవారికి పూజలను మాటూరు జగన్నాథ రావు-వర ఝాన్సీ,తూనుగుంట్ల వెంకట సురేష్ కుమార్-రోజారాణి,చుండూరు గోపాలకృష్ణ పూర్ణచంద్రరావు- కళ్యాణి, మద్దుల సత్యనారాయణ- పద్మజ,కోట సోమశంకర కృష్ణ కిషోర్-స్వప్న,కోట వెంకటరత్నం- అన్నపూర్ణ,తూనుగుంట్ల శ్రీధర్- నాగమణి దంపతులు పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయిశర్మ భక్తులచే పూజలు జరిపించారు. అమ్మవారికి అలంకారాలను నంబూరు చంద్రశేఖర్ శ్రీనివాసరావు,కాలేపల్లి శివరామ ప్రసాద్, ఎండూరి రుక్మిణి,కోరంగి సూర్యకుమారి,తూనుగుంట్ల సత్య సింహ,చందులూరి శివప్రసాదులు అమ్మవారికి అలంకారాలు చేయించారు. మానేపల్లి కాశీ విశ్వేశ్వర రావు, గొడవర్తి వెంకట కృష్ణ వర సత్యనారాయణమూర్తి దంపతులు ప్రసాద ద్రవ్యాలను అందించారు. చన్న తన్మయి, వెంకట ఉమా మహే శ్వర రావు లక్ష్మీ డిపు ను స్పాన్సర్చే శారు.ఈ కార్యక్రమాలను దేవ స్థాన కమిటీ అధ్య క్షులు తూ నుగుంట్ల సాయిబాబా,గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చయ్య,కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# గాయత్రీదేవిగా కామాక్షి అమ్మవారికి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్న వరాత్రుల సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శ్రీకామాక్షి అమ్మవారిని గాయత్రీదేవి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని స్వామివార్లకు దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఉభయదా తలచే అభిషేకం కుంకుమార్చన గణేష్,నవగ్రహ హోమపూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని విశేష అలంకరణ చేసి పూజలను నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు.విజయదశమి దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఆవరణను లైటింగ్ అలంకరణ చేశారు. అదేవిధంగా గురువారం రాత్రి భక్తులు భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వేద గాయత్రీ దేవి అలంకారంలో ఈశ్వరి దేవి



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనం దాశ్రమంలో కొలు వైన ఈశ్వరి దేవి అమ్మవారు వేద గాయ త్రీ దేవి అలంకరణలో శుక్రవారం భక్తుల కు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవా నంద స్వామి ఆధ్వర్యంలో పూజారి మణి బాబు శర్మ అమ్మవారికి పంచామృ తాభిషేకాలు అష్టోత్తర శత నామావళి కుం కుమ పూజలు గాయత్రీ మహా మంత్రా న్ని పఠించి ధూప దీప నైవేద్యాలను సమర్పిం చారు. వచ్చిన భక్తులకు భైరవా నంద స్వామి అల్పాహారం ఏర్పాటు చేశారు. పూజారి మణిబాబు శర్మ తీర్థప్ర సాదాలు అందించారు.

# గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దేవీ నవరాత్రుల్లో భాగంగా బాపట్ల బీమా వారి పాలెం రామాలయం గుడిలో అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సకల వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి ఆ మాత. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో, శంఖం, చక్రం,గద,అంకుశం ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారిని ధ్యానిస్తే అనంత మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలు శాంతిస్తాయి. బ్రహ్మ జ్ఞానం కలుగుతుంది. గాయత్రీ ఉపాసన వల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది.



గాయత్రీ మంత్రజపం చతుర్వేదం పారాయణ ఫలితాన్ని ఇస్తుంది అని తెలియజేశారు ఆలయ కమిటీ సభ్యులు.

# రాజరాజేశ్వరిదేవిగా త్రిముఖ దుర్గాంబ అమ్మవారు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి స్వామి వార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని రాజరాజేశ్వరిదేవి అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య, పి.రామ్మూర్తి అధ్వర్యంలో అర్చకబృందం మహాగణపతి వివిధ హోమపూజలు నిర్వహించారు.



ఈపూజా కార్యక్రమంలో పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొని పూజలుచేసి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రీదేవిగా రాచూరి పెద్దమ్మతల్లి



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మ తల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా రెండవరోజు శుక్రవారం అమ్మవారిని గాయత్రిదేవీగా అలంక రణచేసి దేవస్థానం అర్చకులు గురుచెన్నకేశవ ఆచారి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం హోమపూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించారు.

## గాయత్రీ దేవి అవతారంలో వాసవి మాత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు రెండవ రోజు సందర్భంగా శుక్రవారం శ్రీ "గాయత్రీ దేవి" అవతారంలో శ్రీ వాసవి మాతను అలంకరించడం జరిగింది. వాసవి మహిళా సంఘం వారిచే రాత్రి 7.30 గంటలకు "హారతుల సేవా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు ప్రత్యేక ఉభయ దాతలుగా "శ్రీ వెంకటేశ్వర న్యూ క్యాషున్"అధినేత కొత్త ప్రభాకర్ రావుభార్య సుగుణ కుమారి, కుమారులు శ్రీనివాసరావు భార్య రోజా, కుమార్తె వెంకట నాగ సాయి మానస, కుమారుడు వెంకట నాగ దత్త సాయి హర్ష పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గమైన శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు పల్లపోలు మురళీకృష్ణమూర్తి అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్, ఉపాధ్యక్షులు పొన్నూరు రమేష్ కుమార్ కోడూరు రామలింగేశ్వర రావు, కార్యదర్శి శీరాం గోవర్ధన్ రావు, సహ కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి ఆకుల ప్రసాద్ రావు, వాసవి మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు ఇంద్రావతి, కోడూరి భారతి, అధ్యక్షురాలు చుండూరు గాయత్రి, ఉపాధ్యక్షురాలు పొన్నూరు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ జేఈ శేషగిరిని కలిసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా పంచాయతీరాజ్ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీహరి బదిలీపై సింగరాయకొండ మండలం వెళ్లడం జరిగింది. శుక్రవారం ఒంగోలు నుంచి పంచాయతీరాజ్ జేఈ ఎం.శేషగిరి మండలంకు రావడం జరిగింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్లు శేషగిరి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో విధులను నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ అసిస్టెంట్లు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్లు షేక్ షరీఫ్, గోపి, రామ్, మహేష్, కిరణ్ పాల్గొన్నారు.

## వంట కాలువలు శుభ్రం చేస్తున్న గ్రామ ప్రజలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం తోట వారి పాలెం గ్రామంలో పంట పొలాల గట్ల వెంబడి ప్రవహి స్తున్న నెంబర్ 1 బ్రాంచ్, న్యూ ముతయ్యపాలెం ఛానల్ పంట కాలువలు ఆకు తీయటం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు చేస్తున్న పిన్నిబోయినవారి పాలెం గ్రామ పంచాయితీ తోట వారి పాలెం గ్రామ ప్రజలు.

# అర్హులందరికి మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందించాలి : కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో అర్హులైన రైతులందరికీ మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందిచాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సంబంధిత కంపెనీలకు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయా కంపెనీల ప్రతినిధులతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో సూక్ష్మ సేద్యం తీరు, పరికరాల కోసం ఆసక్తి చూపుతున్న రైతుల వివరాలను ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి పి.వి.రమణ ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. ఇప్పటివరకు 24 వేల మంది రైతులు మైక్రోఇరిగేషన్ పరికరాల కోసం నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే రాయితీ పోనూ తమ వాటా డబ్బులను చెల్లించిన రైతులకు సంబంధించిన 2006 హెక్టార్లకు మైక్రో



ఇరిగేషన్ పరికరాలు సమకూర్చేలా సంబంధిత కంపెనీలకు అనుమతి ఇచ్చామని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆసక్తి చూపుతున్న రైతులందరూ త్వరగా తమ వాటా డబ్బులను చెల్లించేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ను ఆదేశించారు. తద్వారా పరిపాలనా పరమైన అనుమతులు త్వరగా ఇస్తానని ఆమె చెప్పారు. ప్రధానంగా మైక్రోఇరిగేషన్ సాగుకు ఎక్కువ అవకాశం ఉన్న జిల్లాలోని పశ్చిమ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మైక్రో ఇరిగేషన్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు కూడా రైతులకు నాణ్యమైనవి సమకూర్చాలని, సకాలంలో రైతులకు వాటిని అందించడంతోపాటు తదనంతరం అవసరమైన సేవలను కూడా జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు.

## డిగ్రీ స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. కళ్యాణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ కోర్సులకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఒంగోలు దామచర్ల సక్కుబాయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా.డి.కళ్యాణి ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం, మా కళాశాలలో ప్రవేశాలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ కోసం కళాశాలలో హాజరు కావలసి ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఫీజు అన్ని కేటగిరీలకు కేవలం రూ.400 మాత్రమే. రిజిస్ట్రేషన్ తేదీలు 07.10.2024 నుండి 09.10.2024 వరకు ఆలస్య రుసుము లేకుండా చేయవచ్చు. 10.10.2024 నుండి 12.10.2024 వరకు ఆలస్య రుసుము రూ.100/- తో రిజిస్ట్రేషన్ చేయవచ్చు. డిగ్రీ అడ్మిషన్ల కోసం ఆసక్తి ఉన్న వారు దయచేసి ఒంగోలు దామచర్ల సక్కుబాయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి) కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా కోరడమైనది. రిజిస్ట్రేషన్ కోసం అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు 3 సెట్ల జిరాక్స్ ప్రతులు అందించాలి. కళాశాల సమయాలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయి. తక్కువ ఫీజులు, కళాశాల ప్రాంగణంలో ఉచిత డిపార్ట్మెంట్ హాస్టల్ సౌకర్యం కూడా అందు బాటులో ఉంది. ఇప్పటి దాకా డిగ్రీ ప్రవేశాలు పొందని ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది. అదనపు వివరాల కోసం 9494088747 నంబరుకు (కళాశాల పని సమయాలలో) సంప్రదించవచ్చు.

## ఉపాధి హామీ పథకం కొత్త పనులను ప్రారంభించాలి

### జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన కొత్త పనులను ఈ నెల 14వ తేదీ నుండి 21వ తేదీ లోపు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్అన్సారియా, డ్వామా, పంచాయాతీ రాజ్, ఆర్. డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డ్వామా, పంచాయాతీ రాజ్, ఆర్.డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో మంజూరైన కొత్త పనులు గ్రౌండింగ్ ప్రక్రియపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 23 ఆగస్టు 2024న జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టేలా 935 కొత్త పనులు. రూ.11,026.00 లక్షల మొత్తానికి గ్రామసభలలో ఆమోదించడం జరిగిందన్నారు. ఆమోదించిన మొత్తం పనులు పల్లె పండుగ కార్యక్రమం కింద ఈ నెల 14వ తేదీ నుండి 21వ తేదీ లోపు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులు ఈ వారం రోజుల్లో ఈఏ రోజు ఏ పనికి శంకుస్థాపన చేయబడుతుందో షెడ్యూల్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఏ పని ఎంత సమయంలో పూర్తి చేయబడుతుందో గడువును నిర్దేశించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చేపట్టే పనులు నాణ్యతతో నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా పని వారిగా ప్రణాళిక తయారుచేయాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ ఎస్.ఈ బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూఎస్ శాఖల ఈ.ఈలు, డి.ఈలు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో "ఊటుకూరి" పుట్టినరోజు వేడుకలు

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ పూర్వ అధ్యక్షులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం మరియు కల్యాణ మండపం అధ్యక్షులు ఊటుకూరు రామకోటేశ్వరావు 66 వ పుట్టినరోజు వేడుకలు వారి ఇంటి దగ్గర శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన తరువాత రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, ఇతర సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి, రామకోటేశ్వరావు ఉమా అన్న పూర్ణ దంపతులను పూలమాల, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఊటుకూరు రామ కోటేశ్వరరావు వ్యాపార రంగంలో ఉన్నత స్థానానికి ఎదిగి సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో ఇంకా మంచి స్థాయికి ఎదిగి సేవా కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకర రావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ, పి ఎల్ వి నరసింహారావు, చిన్ని మురళీ కృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, దివాకరదత్తు, శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరి బాబు, సంకా సుబ్రహ్మణ్యం (బాబు), పూర్ణ చంద్రరావు, లేవీప్రసాదు, షేక్ ఖాజావలి, గురుశేఖర్, అంజాద్ భాష తదితరులు హాజరయ్యారు.

## చర్మకార వృత్తిదారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

### లిడ్ క్యాప్ నూతన చైర్మన్ మాణిక్యరావుకు సుజన్ మాదిగ బృందం అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిల్లీ మాణిక్యరావుకు ఎం.ఎస్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన పిల్లి మాణిక్యరావుకు రాష్ట్ర ఎమ్ఎస్‌పిఎస్ తరపున పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం లిడ్ క్యాప్‌ను నిర్వీర్యం చేసిందని, దీని ద్వారా ఎందరో మాదిగ చర్మ వృత్తి కులాలు ఆర్థికంగా వెనుక పడ్డారని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నైనా లిడ్‌క్యాప్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాబోయే ఐదు సంవత్సరాలలో ఒక యాక్షన్ ప్లాన్ ద్వారా మాదిగ మృతి కులాలుకు చర్మకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కులాలకు ఆర్థికంగా ప్రయోజనాలను చేకూర్చాలని మాణిక్యరావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో వృత్తి శిక్షణ కేంద్రాలను నెలకొల్పి దానిద్వారా చర్మకార వృత్తిదారులకు ప్రత్యేక శిక్షణను అందించాలని, ఆ వృత్తిపై ఆధారపడిన కుటుంబాలను ఆర్థికంగా బ్యాంకు లు హామీలేని రుణాలను అందజేసి వారి కుటుంబాలకు సంపూర్ణంగా చేయూతనందించేలాగా చర్యలు చేపట్టాలని మాణిక్యరావుకు విజ్ఞప్తి చేశారు దీనిపై స్పందించిన చైర్మన్ మాణిక్యరావు లిడ్ క్యాప్ సంస్థ ద్వారా చర్మకార వృత్తి కులాల కు మేలు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వెల్లంపల్లి బ్రిడ్జిపై లారీ బోల్తా



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో వెల్లంపల్లి బ్రిడ్జిపై బార్లీ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. హైవే పోలీసుల కథనం ప్రకారం వైన్ ఫ్యాక్టరీల్లో ఉపయోగించు బార్లీ బియ్యం లోడ్ తో హర్యానా నుంచి చెన్నై వెళ్తున్న ఆర్జె 11 జిసి నెంబర్ గల లారీ మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లంపల్లి బ్రిడ్జి పైకి రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకుని కునుకు తీయగా లారీ అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి పక్కనే వెళుతున్న ఏపీ 39 డబ్ల్యు 5821 నెంబర్ గల ఆటోను ఢీ కొట్టి బోల్తా పడింది. బియ్యం బస్తాలు చల్లాచెదురుగా రోడ్డుపై పడిపోయాయి.ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగకపోయేసరికి ఊపిరి పీల్చుకున్నారు. హైవే పోలీసులు ట్రాఫిక్‌కి ఎటువంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. మద్దిపాడు ఎస్.ఐ శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఒంగోలులో నిర్విరామంగా 'జడ' నిత్య అన్నదానం

### 79వ రోజుకు చేరిన 'డొక్కా సీతమ్మ' అన్నదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో లాయర్ పేటలో డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన నిర్వహణ 79వ రోజున చేరుకుంది. కరేటి కిరణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేదలకు ఉచిత అన్నదాన నిర్వహణ వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వహస్తాలతో అన్నదానం చేశారు. అన్నదాన నిర్వహణ చేస్తున్న జడ బాల నాగేంద్ర యాదవ్‌ను అభినందిం చారు. నాలాగే అందరూ దాతలు కూడా ముందుకొచ్చి డొక్కా సీతమ్మ ఉచితన ఉచిత అన్నదాన నిర్వహణ ప్రతిని రోజు రోజు కొనసాగించాలని చెప్పారు. డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తానని నిర్వహకులు జడ బాలనాగేంద్ర యాదవ్ తెలియజేశారు.



## శ్రీగిరి నిలయానికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల నుండి అపూర్వ స్పందన లభిస్తున్నది. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఒంగోలుకు చెందిన సింగరాజు గణేష్ సాయి శరత్, లక్ష్మీ సౌమ్య దంపతులు శుక్రవారం శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన సింగరాజు దంపతులకు ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన సింగరాజు దంపతులను శ్రీగిరి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మ కర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు , ఆలూరు లక్ష్మి కుమారి అభినందించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## రైతులను మోసగించిన పత్తి వ్యాపారిపై కేసు నమోదు



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చోళవీడు గ్రామంలో రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేసేందుకు వచ్చిన కొమరోలు మండలానికి చెందిన వెంకటయ్య పత్తి వ్యాపారి తూకం వేయడంలో మోసానికి పాల్పడ్డాడు. స్థానిక రైతులు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. రైతుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కోటేశ్వరరావు వెంకటయ్యపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

## ఎంపీడీఓగా శ్రీనివాసులు బాధ్యతలు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండల నూతన ఎంపీడీఓగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులుని యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ ఏఈగా రవీందర్ రెడ్డి బాధ్యతలు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండల నూతన పంచాయితీరాజ్ ఏఈగా శుక్రవారం రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రాంట్‌లో 15 కోట్లతో మంజూరైనా సీసీ రోడ్లను త్వరలో గ్రామాలలో వేయడం జరుగుతుంది అని తెలిపారు.

## శాప్ చైర్మన్ రవి నాయుడుకి వేణుబాబు అభినందనలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్), చైర్మన్‌గా అనిమిని రవి నాయుడు శుక్రవారం విజయవాడలో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ భవనంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు పాల్గొని రవినాయుడుని పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## రైతులు ఉపాధి అవకాశాలను ఉపయోగించుకోవాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతాపురం గ్రామ సచివాలయం నందు జరిగిన ఉపాధి హామీ గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఉపాధి పని ద్వారా రాయితీలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకు వెళ్ళటానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గ్రామంలో ఉపాధి పనికి సంబంధించి పనులను గుర్తించి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొని 2025-26 సంవత్సరానికి సంబంధించి పనులను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపన పెండింగ్ దరఖాస్తులు వేగంగా పరిశీలించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పరిశ్రమల స్థాపనకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.పరిశ్రమలు, ఎగుమతులపై జిల్లాస్థాయి ప్రోత్సాహక కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం కింద పరిశ్రమలు స్థాపించే ఔత్సాహితులను ప్రోత్సహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. గతేడాదిలో స్థాపించిన పరిశ్రమలకు రాయితీ నగదు కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. గడువులోగా దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసే ప్రక్రియ శరవేగంగా చేపట్టాలన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో 13 దరఖాస్తులు రాగా ఆయా అనుబంధశాఖల నుంచి గడువులోగా 96 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామన్నారు.మిగిలినవి గడువులోగా పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. మరో ఆరు పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులు ఆ శాఖల వద్ద పెండింగ్ లో ఉండడంపై ఆయన ఆరా తీశారు. నిబంధనలు అనుసరిస్తూ పనిచేయాలని చెప్పారు. పి ఎం ఈ జి పి పథకం కింద 135 దరఖాస్తులు రాగా రూ.3.69 కోట్ల నిధులు మార్జిన్ మనీ కింద ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారి నుంచి 35,138 దరఖాస్తులు వచ్చాయన్నారు. 32,487 దరఖాస్తులను మొదటి దశలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదించామన్నారు. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని ఆదేశించారు. సంప్రదాయ వృత్తిదారులు జిల్లాలో అధికంగా ఉన్నందున క్షేత్రస్థాయి పరిశీలన విచారణ సమర్థంగా చేపట్టాలన్నారు. వివిధ ప్రోత్సాహక సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. 350 యూనిట్లకు రూ.7.09 కోట్ల రాయితీతోపాటు వివిధ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతూ కమిటీ తీర్మాంచినట్లు ప్రకటించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామకృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, కమిటీ సభ్యులు భక్తవత్సలం, వివిధ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో వేల సంవత్సరముల నాడు త్రిపురాసురుడని రాక్షసులను సంహరించి శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవిగా స్వయంభూగా వెలసిన శక్తివంతమైన పుణ్యక్షేత్రం త్రిపురాంతక క్షేత్రం. ఈ క్షేత్రంలో దసరా పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రులు ఈనెల మూడో తేదీ నుండి ప్రారంభమయ్యాయి. రెండవ రోజు బ్రహ్మచారిని అలంకారంలో హంస వాహనంపై భక్తులకు బాలా త్రిపుర సుందరి దేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రెండవ రోజు శుక్రవారం కావడంతో నవరాత్రుల్లో అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా ఇష్టమైన ఫలహారములను నైవేద్యంగా సమర్పించారు. ఈ పండుగ రోజుల్లో సుదూర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల జిల్లాల నుండి ప్రత్యేకంగా వచ్చి ఇక్కడే రాత్రులు ఆలయంలో నిద్ర చేసి తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో స్థానమాచరించి పూజా కార్యక్రమాలు చేశారు. ఈ తొమ్మిది రోజులు ఒక్కొక్క వాహనంపై ఒక్కొక్క అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారు కాగా రోజు ప్రతి ఉదయము రాత్రి 8 గంటలకు ఆలయంలోని అమ్మవారి బ్రహ్మోత్సవం మేళతాళాలతో ఆనందోత్సహాలతో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది కదా రెండు రోజులుగా ఇదేవిధంగా గ్రామోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

## విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తా: ఈఈ శ్రీనివాసరావు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి విద్యుత్ సబ్ డివిజన్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తా మని దర్శి ఈఈ పి.శ్రీనివాసరావు అన్నారు. దర్శి మండలంలోని తూర్పు వెంకట పురంలో విద్యుత్ ట్రాన్స్ ఫారంను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూదర్శి సబ్ డివిజన్ లు పరిధిలోని విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తా మని తెలిపారు. గ్రామాలలో లోఓల్టేజ్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని ఈఈ తెలిపారు. ప్రస్తుతం వర్ష కాలం కాబట్టి సిబ్బంది గ్రామంలో ప్రజలు అందుబాటులో ఉండాలని కోరారు. రైతులు వర్షాలు పడుతున్నప్పుడు తమ పొలం స్టాటర్ బాక్స్‌ను తాకటం కాని చిన్న పాటి రిపేర్‌లు చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ అరేటి శ్రీలక్ష్మి,రూరల్ ఎఈ వేణు గోపాల్, కర్నాటి సుబ్బారావు, వెంకట నారాయణ, విద్యుత్ సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పీ.సీ.పల్లిలో మాలల చైతన్య సమావేశం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదచెర్లోపల్లి పంచాయతీలోని ఆదర్శ కాలనీలో మాలల చైతన్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురయ్య మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు ఎస్సీ రిజర్వేషన్ అంగీకరణ వ్యతిరేక పోరాట కనిగిరి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల కోటపాటి రమణ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు పూర్తిగా నిర్మూలించేందుకు వర్గీకరణ పేరుతో మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నా యని అందులో భాగంగానే రాజకీయ పార్టీలకు చేతికి మట్టి అంటకుండా సుప్రీంకోర్టు ద్వారా ఈ వర్గీకరణ అనే అంశాన్ని చెప్పించారని తద్వారా రాబోయే రోజుల్లో రిజర్వేషన్లు కనుమ రుగు అవుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో బడుగు జనార్ధన్ ఉన్నం కేశవ నూక తోటి చెన్నయ్య, గుడిపూడి సోను రాగి, చెన్నకే శవులు, తోకల రత్నం, చొప్పవరపు మాలకొం డయ్య, నూక తోటి మాలకొం డయ్య, చిదర్ల తిరుపాలు, చొప్పవరపు బ్రహ్మ య్య, పోకూరి పుల్లారావు, ఉన్నాం వెంకయ్య, మండల మాలలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బైకు మీద నుండి పడి మహిళ మృతి

సంతమాగులూరు,మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మాలపాడు ఏల్చూరు గ్రామాల మధ్య జియో పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా తన కుమారునికి అనారోగ్యంగా ఉండడంతో భార్య షకీనా తో కలిసి నరసరావుపేట లోని వైద్యశాలలో చూయించుకొని ఇంటికి బయలుదేరారు మార్గమధ్యంలో జియో పెట్రోల్ బంక్ వద్ద బైక్ మీద కూర్చున్న యువతి షకీన చున్నీ పొరపాటున ద్విచక్ర వాహనం మధ్యలో ఇరుక్కుపోవడంతో ప్రమాదవశాత్తు బైకు మీద నుండి పడి మృతి చెందినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.

## పెద్ది ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు నందు రామాలయం గుడి వెనుక మహాలక్ష్మి అమ్మవారి చెట్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పెద్ది సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 16 వ సంవత్సరం నవ దుర్గా దేవి విగ్రహాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

## లిడ్ క్యాప్ చైర్మన్‌కి అభినందనలు



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యాలరావుని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు పరిష్కరించాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత**



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించి సెప్టెంబరు నెలాఖరు వరకు వచ్చిన దరఖాస్తులను రెండు రోజుల లోగా పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.శ్రీలత సంబంధిత అధికారులకు చెప్పారు. ఈ నెల 29వ తేదీన ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రచురించాల్సి ఉన్న నేపథ్యంలో అన్నినియోజకవర్గాల ఈ.ఆర్.ఓ.లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులపైనా, పాఠ శాలల్లో నిర్మాణ పనులు చేపడుతున్నందున పోలింగ్ కేంద్రాలు లొకేషన్, పేరు మార్పులపైనా, ఆయా కేంద్రాల లోని సౌకర్యాలపైనా ఈ సందర్భంగా చర్చించారు. ఇందుకు సంబంధించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆమె అందించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహది త్ వెంకట త్రివినాగ్, ఒంగోలు, కొండపి, యర్రగొండపాలెం, గిద్దలూరు, దర్శి, కనిగిరి ఈ.ఆర్.ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.బ్రహ్మ స్వరూప్, కాలే షా (టి.డి.పి.), సత్యనారాయణ (బి.జె.పి.), డి.క్రాంతికుమార్(వై.సి.పి.), రసూల్ (కాంగ్రెస్), ఇతర అధికారులు పాల్గొన్నారు.